# స్వాతంత్ర్యం రు. 1116/-

పోష్టుజవాన్ ఉత్తరము యిచ్చి వెళ్ళాడు. కృష్ణారావుకి ఆ ఉత్తరము చూచుకొన్న క్షణంనుంచి ఆయన సుకుమార సుందరవదనం యుగ్రగాను రౌద్రాకారంతో కందగడ్డలాగా మారుతుంది. ఆయన వదనంలోని ఆగ్రహదేవత చేస్తున్న ప్రళయతాండవంఫలితంగా యింట్లోని, పెద్ద చిన్న భేదం లేకుండా, భార్యా, పిల్లలు, నౌకర్లందరిమీద ఆ దేవత ఫలితాలు కనపడుతున్నాయి. కృష్ణారావుయొక్క మనస్సు సంపూర్ణంగా తెలుసుకొన్న ఆయన గృహిణీమణి "కమలమ్మ" మాత్రం అప్పుడాయన కెలాంటి ప్రత్యుత్తర మిచ్చి ఆ ఆగ్రహదేవత వీరవిహారానికి అడ్డువస్తే దానికి కలిగే ఫలితాల నెరిగున్నది గనుక ప్రత్యుత్తరమేమీ లేకుండా ఆ దేవత వీరవిహారాన్ని సాగనిచ్చింది. అప్పుడు మాత్రం యింటిలోనివారంతా తమ తమ పనులను చాలా జాగ్రత్తగా భయంగా చేస్తున్నారు. కృష్ణారావుగారికి కలిగిన కోపానికి జడిచి ఆ కోపాన్నుండి యెవరికివారే తప్పించుకోవాలని. కొంతసేపటికి కృష్ణారావుకి కల్గిన కోపం పూనిన ఆవేశం సముద్రపు అలలనుండి, వచ్చే నురుగులాగా ఒక్కసారే చల్లబడ్డది. "ఆగ్రహంతో పెద్దపెద్దగా అరుస్తుంటేవారికి అప్పుడెవ్వరు అడ్డుపలక్కుండా వుంటే కోపమంతా తగ్గి మంచుగడ్డలాగా చల్లబడడం మానవసహజమే కదా ?"

ఈజీఛైర్లో కూర్చొన్న కృష్ణారావు పదేపదే వుత్తరాన్ని చదువుకొంటూన్నాడు. తనలో తనే ఆ వుత్తరంలోని విషయాలేమిటో, అదెక్కడనుండి యెవరు వ్రాశారో తెలియక యింట్లోనివారంతా ఆందోళన పడుతున్నారు. కార్డులోని సంగతులేమీ తెలుసుకోకపోయినా కృష్ణారావుగారికి కలిగిన ఆగ్రహానికి మాత్రం ఆ వుత్తరమే కారణమని గ్రహించగలిగిన కమలమ్మ వంటిపిల్లాడిని చంకనెత్తుకొని మెల్లగా భర్తచెంత జేరింది. భర్తమాత్రం వుత్తరాన్ని చదువుకొంటూ పూర్తిగా అందులోనే లీనమై పళ్లు పటపటా కొరుకుతూ తసేం చేస్తున్నాడో తెలియలేని స్థితిలో వున్నాడు. యీ పరిస్థితులన్నీ గ్రహించి తెలుసుకోగల్గిన కమలమ్మ "యేమండీ కాఫీ తాగుతారా" అని భర్తని ప్రశ్నించింది. ఆయనేమీ సమాధానం చెప్పకముందే నౌకర్ని కాఫీ తెమ్మని చెప్పటం, నౌకరు కాఫీ తెచ్చియివ్వడం అంతా క్షణంలోనే జరిగిపోయింది.

"కాఫీ త్రాగండి ఆరిపోతుంది" అంటూ కాఫీని గ్లాసులో అరబోస్తూ భర్త కందించింది. భర్త మారుమాట్లాడకుండా ఒకసారి భార్యవంక, కాఫీవంక చూసి, కాఫీ త్రాగటం పూర్తిచేశాడు. నెమ్మదిగా సమయం కనిపెట్టి కమలమ్మ భర్తతో మెల్లగా ఆ వుత్తరంలోని సంగతులు గ్రహించాలని కొంచెం దగ్గరగా జరిగి యిలా అడిగింది—

రచన

## శ్రీ దావర్ల వరదయ్య

"ఆ వుత్తర మెక్కడనుండి వచ్చింది?" అని అడగటంతోనే వుత్తరాన్ని ఆమెమీద గిరాటేశాడు చూసి చదువుకో మన్నట్లుగా. ఆ వుత్తరాన్నంతా చదివింది. అయితే "యీ వుత్తరం అబ్బాయి మామగారే వ్రాశారంటారా ?"

"ఇంకెవరు వ్రాస్తారు, క్రిందసంతకం కూడా యెడ్లాపెట్టక యింకా వెధవాయె వ్రాశాడో లేదో అని అడుగుతావే. వాడికెంత గర్వం యెంత పొగరు. పెళ్లిచేశాక ఆడపిల్లను యింటిదగ్గరుంచుకొని నలుగుర్లోను తలెత్తుకు తిరగాలనేనా? సిగ్గుండొద్దూ? తనూ ఓ పెద్దమనిషట పెద్దమనిషి. కూతుర్ని అత్తగారింటికి పంపలేని వెధవాయి. బుద్ధుండొద్దూ" అంటూ యింకా సాగిస్తున్నాడు ధోరణి మానకుండాగా.

"ఈరోజు మన అబ్బాయి రాజేశ్వరరావు కూడా వస్తాడుకదూ! వాడికే వదిలేస్తాం పోనీండి మీ కెందుకింత కోపం పైగా అల్లుణ్ణికూడా ఒకసారి వచ్చి మాట్లాడి పొమ్మన్నాడు గదా. అబ్బాయిమీరు పంపుదాంలెండి వాడే, చూసుకొంటాడు అన్ని వ్యవహారాలూను అంది కమలమ్మ.

"ఏమిటీ వాడింటికా పరువూ, మర్యాదా, సిగ్గు, బిడియాలు లేని ఆ పనికిమాలినవాడింటికి నా కొడుకుని పంపుతామగా చూస్తాం. యేమైనాగాని నేను పంపేదేలేదు. యేంచేస్తాడో ఆ వెధవ? అసలు మావాడికి పెళ్లే కాలేదనుకుంటాను. ఇంకొక లక్షణమైన సంబంధంచూసి మా వాడికి మళ్లీ పెళ్లిచేసి ఆ వెధవలకు సరిగ్గా బుద్ధొచ్చేటట్లు చేయాలిగాని, వాళ్లింటికి పంపి రాజీలు, రాయబారాలూనా నేను జరిపేదీ? జరగదు. అట్లా నా గొంతులో ప్రాణముండగా మాత్రం జరగదు" అని తన కోపాన్నంతా వెళ్లగక్కుతున్నాడు కృష్ణారావు. యిక యిప్పుడు మాట్లాడి ఆయన కోపాన్ని యెక్కువ చేయడమేగాని లాభం లేదనుకొన్న కమలమ్మ "సరేలెండి యెలాగో చూచుకోవచ్చు అంటూ భర్తని భోజనానికి లెమ్మని అప్పటికా ప్రస్తావన విరమించింది.

కృష్ణారావుగారికి ముగ్గురు మగపిల్లలు. అందులో పెద్దవాడు రాజేశ్వరరావు. మద్రాస్‌లో బి. యే. చదువుతున్నాడు. కాలేజీకి శెలవలైనందున రాజేశ్వరరావు యింటికొస్తున్నాడు. రాజేశ్వరరావుకు సంవత్సరంక్రాతే పెళ్లిచేశాడు తండ్రి కృష్ణారావు. వీరి గ్రామానికి కొంచెం దూరంలోనే అప్పటికి మంచి సంబంధమేనని నిర్ణయించుకొని.

పెండ్లికి రాజేశ్వరరావుగారి యిష్టంలేకపోయినా కృష్ణారావు బలవంతంమీద పిల్ల తండ్రిదగ్గరనుంచి రు 1116/- కట్నం కూడా తీసుకొన్నారు. వివాహం పెండ్లికూతురి యింటిదగ్గరే జరిగింది. 'శుభస్య శీఘ్రం' అన్నట్లు పెండ్లిలోనే శోభనం కూడా జరిపించారు. పెండ్లినిద్దరలకు పిల్ల తరఫువారు యేవోసాకులు చెప్పి కృష్ణా

రావుగారింటికి రాకుండానే జరిపించేశారు నిదరలకు మనయింటికి రాలేదనే విచారము కమలమ్మకు తప్ప యింకెవ్వరూ ఆవిషయాన్ని గూర్చి విచారించుకోవడమే లేదు పిల్ల "స్కూల్ ఫైనల్" వరకూ చదువుకొంది తెలివిగలది రూపసి మురిసిపోయారు ఆ అమ్మాయి సౌందర్య, గుణ, విశేషాలను చూసి కృష్ణారావుగారి తరఫువారంతా పెండ్లి వైభవోపేతంగా జరిగింది అనుకున్న కట్నం, లాంఛనాలు అన్నీ అనుకున్నట్లుగానే జరిపించాడు పిల్లతండ్రి

పెండ్లికి వెళ్లిన పెద్దలు, గ్రామస్థులు, కృష్ణారావుగారింటికి ఆడపిల్లతరఫువారు పెండ్లి నిద్దర్లకు రాకపోయారే అనే సంశయాలు లేకుండా అన్నివిధాల చాలమంచి సంబంధమే దొరికిందని అనేక విధాల కొనియాడారు కృష్ణారావుని వీళ్లపొగడ్తలకి వుప్పొంగిపోయాడు ఆరోజున కృష్ణారావు తనకొడుక్కి మంచిసంబంధం దొరికిందిగదా అని

వివాహం జరిగి సంవత్సరం అయిపోతుంది సంవత్సరం కావచ్చినా యింతవరకూ అమ్మాయిని కాపరానికి పంపలేదు పోనీ కాపరానికి పంపకపోయినా, యెపుడు తీసుకొచ్చికొని పదిరోజులు వుంచుకొందామన్నా వాళ్లు పంపడంలేదు కృష్ణారావుగారింటికి యీ సంవత్సరంలో అమ్మాయిని పంపకపోవటం చూస్తుంటే పెళ్లినిదరలకు కూడా యెందుకు పంపలేదా! అని యిదంతా అయోమయంగా వున్నట్లు, వాళ్లేదో మోసం చేశారని తలుస్తున్నాడు కృష్ణారావు

కృష్ణారావుకి చెప్పరానంత ఆగ్రహం కల్గింది పిల్లతండ్రిమీద యేంచేయాలి అనే ఆలోచనతోనే రోజులు సాగిపోతున్నాయి యింతవరకు ఒక నిర్ణయానికి రాలేకపోతున్నాడు .

శెలవలకు కుమారుడు వస్తున్నాడుగదా . ఒక పదిరోజులు కొడుకు, కోడలూ, యింట్లో చిలకా, గోరువంకల్లాగా వుంటే ముచ్చటగా చూసుకొందామని భార్య వాళ్లకు కబురుచేయుమని, లేకుంటే వెళ్లి తీసుకొని రమ్మని భర్తని బలవంతంచేసింది ఒక వారంరోజులు కొడుకూ, కోడలూ ముచ్చటగా వుంటే చూసుకోవాలనే వుంటుం దిగదా యే తలిదండ్రులకైనా భార్య ప్రోత్సాహంమీదగాని, ఆయనలోకల్గిన ఆచూసి ఆనందించాలనే ఆశతోగాని రాజేశ్వరరావు మామగార్కి వుత్తరం వ్రాశాడు తన కోడల్ని పంపించమని యిదివరలో అనేకసార్లు కబుర్లు తనూ, యింకా మనవారు వెళ్లినా పంపలేదనే సందేహంతోనే చూస్తాం యిప్పుడు కూడా అనుకొని.

వీరు వ్రాసిన వుత్తరానికి రాజేశ్వరరావు మామ సమాధానంగా తిరిగీ వుత్తరంమాత్రం వ్రాశాడు ' పిల్లని పంపించకుండా ఆ వుత్తరములోని సమాధాన మేమున్నదోగాని, అది చూసుకొన్నప్పటినుండి మండిపోతున్నాడు అందరిమీద . కన్న కుమారుని అత్తగారు కృష్ణారావుగారింటికి కోడల్ని పంపకపోయినా అన్ని మర్యాదలూ సరిగానే జరుపుతున్నారు యీ సంవత్సరంలో ప్రతి పండక్కి అల్లుణ్ని తీసికెళ్లాలని మామవస్తే అల్లుడు చదువుకొంటున్నాడు గాన యింటిదగ్గర, గ్రామంలో లేనికారణంగా రాజేశ్వరరావు కూడ మామగారింటికి వెళ్లి యుండలేదు రాజేశ్వరరావు యింటకివస్తానని చెప్పిన బండి వచ్చేవేళ కావస్తుంది స్టేషన్‌కి బండి పంపింది కమలమ్మ

పట్నంనుంచి అబ్బాయి వస్తున్నాడనే సంతోషముతో పలురకాల పిండివంటలు తయారుచేస్తుంది కన్నతల్లి కమలమ్మ కృష్ణారావుమాత్రం రాజేశ్వరావు మామగారిపైన తీసుకోవలసిన ప్రతీకారచర్యలనుగురించిన ఆలోచనలలోనే నిమగ్నమైయున్నాడు స్టేషనుకు బండితీసికెళ్లిన బండివానితో రాజేశ్వరరావు రాకకోసం యింట్లోనివారంతా (కృష్ణారావు తప్ప) యెదురుచూస్తున్నారు

పట్నంనుంచి చిత్ర విచిత్రములైన సామానులు నాకు తెస్తాడంటే నాకు తెస్తాడని పసిపిల్లలు తమకు అన్నయ్య తెచ్చే ఆటబొమ్మలను గురించి కజ్జాలాడుతూ వాదప్రతివాదాల్తో ఆ యిల్లంతా ఆనందమయంగా వుంది స్టేషన్‌కెళ్లిన బండి తిరిగొస్తుంది అదుగో అన్నయ్య అని పిల్లలు అరుస్తూ యింట్లోనుంచి తల్లిని కేకలేస్తూ వాకిట్లో అన్నయ్య రాకకోసం యెదురుచూస్తూ గంతులేస్తున్నారు తిరుగొస్తున్న యెద్దుబండినిచూసి బండి దగ్గరకొస్తుంది బండివాడు వెంకన్న మాత్రం తన సెమటను తుడుస్తూ క్రిందకు దిగాడు 'అన్నయ్య యేడీ రాలేదు ?

"అమ్మా! కమలమ్మా! అని కేకేశాడు వెంకన్న –

"యేం ? వెంకన్నా! అబ్బాయి వచ్చాడా" ఆదుర్దాగా లోనుండి బయటకొస్తూనే అడిగింది అబ్బాయియెక్కడ ? అని

"రాలేదమ్మా! బాబుగారు! బండి మన స్టేషనునుంచి వెళ్లాక చాలాసేపు చూసి, చూసి యికచేసేది లేక మళ్లీ బండివస్తుందేమోనని ఆస్టేషన్‌లో వున్నవాళ్ల నడిగితే యిక పట్నంనుంచి వచ్చే బళ్లు లేవు రేపేనని చెప్పారమ్మా! యింకేం చేస్తాంలే అని దారిలో బాబుగారు వస్తున్నారేమోనని చూసుకొంటూ ఆశతో వచ్చానమ్మా . నాకంటే ముందే వచ్చాడేమో అబ్బాయిగారు రాలేదన్న మాట యింకేం" అన్నాడు తనుబడ్డ శ్రమంతా వృథా అయిందన్న నిరాశతో ఒక్కసారే యిల్లంతా బావురుమంది అంతకు ముందున్న ఆనందోత్సాహాలు తగ్గి యింట్లోనివారంతా రాజేశ్వరరావు యెందుకు రాలేదా అనే తర్కించుకొంటున్నారు వెంకన్న బండిని యింటిదగ్గర వదలివస్తానంటూ వెళ్లిపోయాడుబండిని తోలుకుంటూ .

"యేమండీ! అబ్బాయి రాలేదు చూశారా ?" అంది కమలమ్మ

"యిప్పుడు రాకుంటే రేపు వస్తాడులే" అని ముక్తసరిగా సమాధానంతో నిశ్శబ్దంగా వుంది ఆ గృహ వాతావరణం

రాజేశ్వరరావు యెందుకు రాలేదనే ఆలోచనలో నిండిపోయిన కమలమ్మ ఆ రోజు యింటిలో యే పనీ చేయలేకపోయింది నౌఖర్లుకూడా అంతే అప్పుడు కనుక అలాగా నిరుత్సాహంతో తమ పనులు చేస్తున్నారు "యీ ప్రాపంచిక విషయాలేమీ పట్టనట్లుగా సూర్యభగవానుడు పశ్చిమాద్రిని క్రుంగిపోతూ రక్తమును గ్రక్కుతున్నాడా దిశలో పగలెల్లా నిప్పుకణములు చల్లిన తన వాడియైన కిరణములతోనే" ఆ దృశ్యము చూచుటకు హృదయంగమంగా వుంది ప్రొద్దు గ్రుంకింది "చంద్రుడు తన చల్లని వెన్నలతో పగలెల్ల కష్టబడి అలసిపోయిన కష్టజీవులను తన చల్లని వెన్నెల చూపులతో వూరడిస్తున్నాడు" నిండైన పండు వెన్నెలతో చంద్రుడా రోజున ప్రజల నాకర్షించుకొంటున్నా కమలమ్మ మాత్రం కొడుకు రాలేదనే విచారంలో వుంది ఆ రాత్రి కామె భోజనం చేయలేదు కొడుకుమీద గల ప్రేమతో రాలేదన్న నిరాశ కారణంగా

బాలభానుడు తూర్పు దిశను తన తేజోరూపంతో వుదయిస్తున్నాడు గ్రామంలోని యువతులు తూర్పుదిక్కుగానున్న నీలాటి రేవుకు బిందెలు చంకనెత్తుకొని వయ్యారంగా నీళ్లకొరకు వెళ్తున్నారు . హంసగమనంతో ఆ దృశ్యంచూడ కనుల పండుగగ వుంది కమలమ్మకూడా తన గృహకార్య నిర్వహణలో వుంది ఆమెను చూస్తుంటే రాత్రి నిద్రపోలేదని ఆమె

(36-వ పేజీ చూడండి)

# "నా స్వాతంత్ర్యం రు 1116/-"

(14-వ పేజీ తరువాయి)

చప్పకనే తెలుస్తుంది యీ రోజైనా వస్తాడనే ఆశవుంది యింట్లోనివారికి కృష్ణారావు.. ఫలహారం కాఫీ సేవించి, ఆ రోజువచ్చిన దినపత్రికను చూస్తున్నాడు కండ్లకు జోడు తగిలించుకొని యీజీ ఛైర్లో కూర్చుని కృష్ణారావుగారికి టెలిగ్రాం" అంటూ పోస్టుజవాన్ యిచ్చిపోయాడు టెలిగ్రాం చూసుకొన్నాడు నిర్ఘాంతపోయాడు 'యేమేవ్' అని పెద్దగా భార్యని పిల్చాడు యేదో ముంచుకుపోతున్నట్లుగా "యేమిటండీ" అంటూ కమలమ్మ భర్త చెంతకు వచ్చింది వంటింట్లోనుంచి

"అబ్బాయి యిక్కడకు రావటంలేదట" వాడి భార్య టెలిగ్రాం యిచ్చిందట అందుకని మామగారింటికే వెళ్తున్నాడట బండి దగ్గర కొస్తూ యీ టెలిగ్రాం యిచ్చాడు అని టెలిగ్రాంలోని సంగతులు భార్యతో చెప్పి యింక ఆమెముందు వుండలేక చెప్పకుండానే బయలుదేరాడు యింట్లోనుంచి, తనేదో తప్పుచేసినవాడిలాగా రాజేశ్వరరావు మామ వ్రాసిన వుత్తరంచూసిన క్షణంనుంచి మండిపోతున్న కృష్ణారావుకి యీ టెలిగ్రాం తలవంపులుగా వుండి యిక మాట్లాడలేక మనస్సు కొంత స్థిమితపర్చుకోవలననే యింట్లోనుంచి బయటకు వెళ్లాడు

కమలమ్మ మరీ కృంగిపోయింది కన్నకొడుకు యింటికి రాలేదని ఒకవిధంగా సంతోషించింది "కొడుకూ - కోడలూ సంతోషంగా వుంటారుగదా" అని కన్నతల్లి గనుక కొడుకుపైగల ప్రేమతో కనులనుండి అశ్రువులను జలజలా రాల్చింది. టెలిగ్రాం చూసి యెంతసేపటివరకో.. యిక రాజేశ్వరరావు వస్తాడనే ఆశలేదు. ఆ మాటనే మరచిపోజూస్తున్నారు ఆ గృహంలోనివారంతా కన్నతల్లి మాత్రం తరచుగా కళ్లనీళ్లు పెడ్తూనే వుంది ఇక కృష్ణారావుని గురించి చెప్పలేంగదా వియ్యంకునితోపాటు యిపుడు రాజేశ్వరరావుమీద కూడా మండిపోతున్నాడు

మూడురోజులు గడిచిపోయింది రాజేశ్వరరావుని గురించి ఆ యింట్లోనివారంతా మర్చిపోయారు కన్నకడుపు కమలమ్మ తప్ప తన కొడుకు మామగారింటికి వెళ్లినందున కృష్ణారావు మండిపోతున్నాడు "అగ్గిమీద ఆజ్యం" పోసినట్లుగా వుంది కృష్ణారావు ప్రవర్తన

టెలిగ్రాం వచ్చిన నాల్గవరోజున కవరొకటి వచ్చింది కృష్ణారావుకి ఆ కవరు చించి చూస్తున్నాడు వుత్తరం వచ్చిన సంగతి తెలుసుకొన్న కమలమ్మ తన యిద్దరు పిల్లలతో గుమ్మంలో నుంచొని ఆ వుత్తరం చదవమని భర్తనికోరింది. ఆయనా జాబుని చదువుతున్నాడు ఒక్కొక్క అక్షరం చదివేటప్పుడు తను రౌద్రాకారాన్ని తాలుస్తున్నట్లు వదనంలో అనేక మార్పులు కలుగుతున్నయి యిదంతా చూస్తూ గుమ్మంలోనే కూలిపోయింది కమలమ్మ.

"పూజ్యులైన"
తలిదండ్రులకు
నమస్కారములు

నాన్నగారూ!

చిరంజీవులైన నాతమ్ములు క్షేమంగా తమ హృదయాహ్లాద మొందేట్లుగా ప్రవర్తిస్తున్నారని తలుస్తాను యిక్కడ మామగారు మేము క్షేమంగా వున్నాం తమ క్షేమములకొరకు ఎదురుచూస్తూ భగవంతుని ప్రార్థిస్తున్నాను నేను యింటికి రానందుకు అమ్మ మిక్కిలిగా విచారిస్తుందనుకొంటాను నేను మీ కోడలి టెలిగ్రాం ప్రకారం మామగారింటికే వచ్చితిని తమకు మామగారు నా గురించి లోగడ వ్రాసిన కార్డు చేరి సంగతులు తెలిసికొనియుందురు, అందులో తమ కోడల్ని మన యింటికి పంపటంలేదని నన్నే వారి యింటికి రమ్మని వ్రాసియుండిరి యీ విషయంలో నా మనస్సాక్షిగా నేను వీరి యింటిదగ్గరేవుండట న్యాయమని భావించి యిక్కడనే వుండుటకు నిశ్చయించుకొంటిని

మీరొకప్పుడు సంతలో ఖరీదుచేసిన ఆవును పైకమిచ్చిన వెంటనే మన యింటికి తీసుకొని వచ్చియుంటిరి ప్రస్తుతము నేనేమి చేయుటకైనా అస్వతంత్రుణ్ని నా స్వాతంత్ర్యముకొరకు నేటినుండి కృషి చేయ నిశ్చయించుకొన్నాను

నా కిష్టములేకున్నా కనిపెంచిన తండ్రిగారి ఆజ్ఞప్రకారం నా పెండ్లికి నా పేరుతో తీసుకొన్న కట్నమునకు నా అనుమతి వున్నట్లే గనుక నే నా క్రయధనమునకు నా స్వాతంత్ర్యమును సంతలో వస్తువులాగా నా పెండ్లికే వీరికి (మామగారికి) అమ్ముడుపోయాను నన్ను కొన్న యజమానురాలు లక్ష్మి (నా భార్య) ఆజ్ఞప్రకారం నడుచుకోవలసిన వాడనేగాని నా యిష్టప్రకారం స్వేచ్ఛగా నడచుకొనుటకు నేను బానిసను స్వేచ్ఛాహీనుడను క్రయధనమున కమ్ముడుబోయిన మానవప్రతిమను తత్కారణంగానే నాభార్య నాకిచ్చిన టెలిగ్రాం చూచుకొని తమ ఆజ్ఞలేకుండానే యిక్కడికి వచ్చేశాను.

వీరి కట్నంసొమ్ము తిరిగి యివ్వగలిగేంతవరకూ నా బానిస సంకెళ్లు విడిపడవు అంతవరకు నేను నా స్వేచ్ఛగా తమను కలుసుకోలేకపోవచ్చును విచారం వీరివద్దనుండి గ్రహించిన కట్నపుసొమ్మును తమరే వీరికి చెల్లించి నా దాస్యశృంఖలములను తొలగించవలయునని నా కన్నతల్లి వాత్సల్యము తమను ప్రార్థింపవచ్చును అమాయకురాలైన ఆమెను తమ రేమి ఆగ్రహింపక నా తల్లి తప్పిదమును మన్నించండి

యీ సంవత్సరము నేను బి యే లో పట్టభద్రుడను కాగలందులకు తమ యిరువురి ఆశీర్వాదములను కోరుచున్నాను తమ ఆశీర్వాదబలముచే నేను బి యే లో ప్యాస్ కాగలననే ధైర్యంతో తదనంతరం యే వుద్యోగమైనా చేసి నా శరీరకష్టముతో సంపాదించిన సొమ్ముతోనే నా బానిస బ్రతుకునుండి స్వాతంత్ర్య జీవనముకొరకు దారి చూచుకొంటాను యిదే నా తుది నిర్ణయం

నన్ను నవమాసములు మోసి, కని, పెంచి పెద్దవాడినిచేసి, చదువు సంధ్యలు చెప్పిస్తూ కష్టసుఖములలో కష్టములనా దరిచేరకుండా కాపాడుతూ పెంచిన తలిదండ్రుల ఆజ్ఞలను శిరసావహించినవాడను కుటకు గాను నే నా రోజున సంతలో పశువులాగా అమ్ముకొని కట్నమనే మర్యాదతో కూడిన క్రయధనమును నాతండ్రిగారు తీసుకొన్నందున అంగీకరించి మిన్నకుంటిని నేనమ్ముకొన్న నా స్వేచ్ఛా స్వాతంత్ర్యలను మరల నాకష్టఫలితంగా సంపాదించుకొని నా సహచరులలో మోమెత్తి తిరుగగలనని తలుస్తాను. లోకు లెన్ని విధాలనుకొన్నా. నేనుమాత్రం నా మనస్సంగీకరించిన నాహృదయానందకర మార్గమునుండి యెన్ని అడ్డంకులువచ్చినా చలించకుండా నాగమ్యస్థానమును చేరుకోగలందులకు తమ యిరువురి ఆశీర్వాదములను కోరుచూ నాహృదయపూర్వక వందనముల నర్పిస్తున్నాను

గనోక్యూల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వరఫార్మశి, రాజమండ్రి.

ఇకముందు వ్రాయుటకు నా చేతిలో కలము సాగుట లేదు యీ ఉత్తరము నా యజమానురాలుకు తెలియకుండా వ్రాసిచిన్న తప్పిద మొనరించితిని

యీ తప్పిదమును మన్నించగలదనే భావించుకుంటున్నాను. తమరేమీ ఆగ్రహించవలదు

నమస్కారములు.
సెలవు
మీ రాజేశ్వరరావు
20-8-51

పై ఉత్తరం చదవటం ముగించుటతో నే కమలమ్మ పొంగి పొరలివచ్చే దుఃఖాన్ని ఆపుకోలేక కెవ్వున కేక వేసి గుమ్మంలో నే కూలిపోయింది.

రాజేశ్వరరావు దగ్గర లేడనే తెలియకుండా కృష్ణారావు కాలు కాలిన పిల్లలాగా యిల్లంతా కలియతిరుగుతూ పెద్ద పెద్ద కేకలతో మండిపోతున్నాడు రాజేశ్వరరావు మీద

గ్రామస్థులు రాజేశ్వరరావును గురించిన వాదోపవాదాల్తో కాలం వెళ్లబుచ్చుతున్నారు నలుగురు చేరినపుడల్లా సనాతనులూ పెద్దగా వయసుమళ్లిన ముసలులూ. యిదంతా "కలియుగ ప్రభావం" కాకపోతే "పెళ్లాంకు అమ్ముడుబోయానని యే మగాడైనా తల్లి తండ్రులకు వ్రాస్తాడా?" అని రాజేశ్వరరావు చర్యలను ఖండిస్తుంటే, అప్పుడే అక్కడుండే "యువకవర్గం" "అభ్యుదయ కాముకులు", సంఘసంస్కరణాభిలాషులు" ఆడుబిడ్డలగన్న పేదసంసారులు పైవారి వాదన ఖండిస్తూ "బూజు పట్టినసంఘ సంకెళ్లు నేటినుండి ఒక్కొక్కటే తొలగించబడుతుంది" రాజేశ్వరరావు లాంటి నవయువకుల ముందడుగు మూలంగా నంటూ పొంగిపోతున్నారు

★

# పెళ్లి పిలుపు

(20-వ పేజీ తరువాయి)

తినాలి కాని, తింటే ఎంత కావలిస్తే అంతా పొట్టబ్రద్దలయేటట్లు పెట్టిస్తా

వ అయితే అత్తారూ రేవూరు? కట్నమెంత?

భ మావూరే! మాయాపురమే! వాళ్లకు తోచిన కట్నం యిస్తారు అంతే! అన్నట్లు మీ భార్య ఏరీ? పిలు! యీ శుభవార్త ఆవిడకుకూడా అందజేస్తాము

వ ఆవిడగారు యిక్కడ ఉంటేగా! పుట్టింటికి వెళ్లింది ఏడాదికి పదకొండు నెలలు పుట్టింట ఉంటానంటే, యింక పెళ్లిళ్ళు చేసుకుని సంసారాలు చేయడమెందుకోయి చదువుకున్న పిల్లకదా అని సరదాగానే చేసుకుంటే, యిప్పుడు ముప్పుతిప్పలా పెడుతుందిరా

భ అరెరె! అలాగా

వ ఏడాదికి ఏదో ఒక నెల కాపురం చేస్తుంది యింట్లో వంటా చెయ్యదు ప్రత్యేకం ఒక వంటలక్కని పెట్టమంటుంది ప్రొద్దున్నించి సాయంత్రం దాకా, షోకుచేసుకుంటూ, నవలలు, సినీమాలు, క్లబ్బులు, స్నేహితుల తోటి కాలంగడుపుతుంది అసలు సంసారం అక్కర్లేనట్టుగా సంచరిస్తుందిరా అది

భ ఆ అమ్మాయి నీతో B A చదువుకుంటూంటేటప్పుడు బాగా ఉండేది కదుట్రా నువ్వంటే ఎంతో పడి చచ్చిపోయేది

వ అందుకే కదుట్రా మావాళ్ళు వద్దంటున్నా పెళ్ళిచేసుకున్నది యీ పెళ్ళివల్ల మావాళ్ళకూ దూరమయ్యాను, పోనీ సంసారం బాగుందామంటే దీని తీరు యిల్లా ఉంది

భ యిక్కడ ఉంది కాదురా! సంగతేమిటో నేను అడిగేవాణ్ణి

వ నీమాట ఒక లెక్కా దానికి! నా మాటకే దిక్కు లేదు కాని యిది పల్లెటూరుట యిక్కడ ఆవిడకేమీ తోచదుట అందుచేత వాళ్ళ నాన్నగారి ఊరిలో ఉంటుంది అస్తమానం


భ యీ విషయంలో తగిన చర్య తీసుకోవాలోయి ఊరుకోకూడదు.

వ వాళ్ళనాన్న డిప్యూటీ కలెక్టరట, డబ్బున్న వాడుట, నేను డబ్బులేని దరిద్రుణ్ణిట B A చదువుకుంటున్నపుడు, దానితో కలిగినస్నేహంవల్ల, మోజు కుదిరి, తలితండ్రుల్ని కూడా లెక్కచేయకుండా, నా వా[illegible] 25 ఎకరాల మాగాణి భూమిక [illegible]కుని, స్వపోషణార్థం యిక్క[illegible]ఏలో గుమాస్తా గిరి సంపాదించుకుని, యింత త్యాగంచేసి పెళ్ళిచేసుకున్నానే, దానికా విశ్వాసం లేదు చూడు నేను ఎందుకూ పనికిరానివాణ్ణని అంటుంది యిప్పుడు యివన్నీ చూస్తాంటే, ఏమిటీ పెళ్ళిళ్ళు అర్థం పర్థం లేకుండా అందులో యీ కాలపు అమ్మాయిలని ఎవరు నమ్ముమన్నారు, అని ఒక విచారం కలుగుతోందంటే నమ్ము! భవిష్యత్! ఏదో బాగా స్నేహితుడవు కాబట్టి, గుండె విప్పి, నా కష్టసుఖాలు నీ ఒక్కడితో చెప్పుకుంటున్నాను. హృదయశాంతి కోసం

భ నిన్ను చూస్తే జాలివేస్తోందిరా


## రాజా బ్రాండ్ బంగారు కవరింగ్ ఆభరణములు

కలగు 10 సం॥ గ్యారంటీ




రెండు వాదం కాపీ చంద్రహారములు 24 యించి పేట 1 కి రు 11/ సాదా నల్లపూసల చైను 18 యించి 1-కి రు 5/- ఫ్లవర్ నల్లపూసల చైను 18" యించి 1-కి రు 7/8/ ఆర్డరుతో 800 డిజైనులుగల క్యాటలాగు పంపబడును ప్యాకింగు పోస్టేజి రు 1-0-0 అదనము.

రాజాగోల్డు కవరింగ్ కంపెనీ, (రిజిష్టర్డు)
రాజాబిల్డింగ్సు, మచిలీపట్నం.


వ ఓహో మా వాళ్లు అడుగుతారు దాని బుద్ధి తిన్నగా ఉందా అని! లేకపోతే అస్తమానం పుట్టింటి దగ్గర ఉండడ మెందుకూ అని, నాకూ అనుమానమే కాని గట్టిగా ఏమనగలం? (మెల్లిగా) చెప్తున్నంటే సిగ్గుసిగ్గు! అప్రతిష్ఠ! యివన్నీ చూస్తాంటే ఏమిటీ సంసారాలు, ఏమిటీ పెళ్లిళ్లు! అని విరక్తి కల్గుతోందంటే నమ్ము భవిష్యత్! అన్నట్టు నే వాగేస్తున్నాను నువ్వు భోంచేశావా!

భ లేదు చెయ్యాలి

వ అరెరె! ఒక పావుగంట క్రితమే భోంచేశాను యింట్లో స్వయంపాకం పోనీ కాసేపాగు వండి పెడతా

భ అక్కర్లేదు నీ కెందుకురా శ్రమ హోటల్లో భోంచేసి నేను యింటికి వెళ్ళిపోతా నువ్వు నా పెళ్లికి తప్పకుండా రావాలిసుమా మరి నే వెళ్లిపోతా

వ అల్లాగేరా తప్పకుండా వస్తాను.

## 4 వ రంగం

(మాయాపురంలో కవిస్వామిగారి యిల్లు)

భ (స్వగతము) శుభమా అంటూ పెళ్లి చేసుకుంటున్నానని పిలుస్తే, యీ గొడవలన్నీ విన్నానేమిటి? కొంపదీసి యిది ఏమన్నా అపశకునమా అనేకమంది